క్లుప్తంగా

19న పెదపూడి మండల సమావేశం

పెదపూడి: పెదపూడి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 19వ తేది మధ్యాహ్నం 2.30 గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ పి.ఆశాజ్యోతి ఒక ప్రకటనలో బుధ వారం తెలిపారు. ఎంపీపీ కేతా తులసి అధ్య క్షతన జరిగే ఈ సమావేశానికి వివిధ శాఖాధికా రులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకా వాలని కోరారు. గత మూడు నెలలుగా జరి గిన ప్రగతిని అధికారులు వివరిస్తారన్నారు.

క్రైస్తవుల ఉపవాస ప్రార్థనలు ప్రారంభం



కోరుకొండ ఆర్‌సీఎం చర్చిలో మాట్లాడుతున్న ఫాదర్ మాణిక్యం

మధురపూడి: క్రైస్తవుల ఉపవాస ప్రార్థనలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా తొలి రోజు విబూది పండగను బుధవారం భక్తిశ్రద్ధ లతో జరుపుకొన్నారు. కోరుకొండ ఎస్సార్ నగ ర్‌లోని ఆర్‌సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్ మాణిక్యం మాట్లాడుతూ ఏసుక్రీస్తు అనుభవించిన శ్రమలు, సిలువపై మరణించి, తిరిగి పునరుత్థా నుడైన రోజులకు గుర్తుగా తపస్సు కాలాన్ని జర పాలన్నారు. అమితమైన ఉపవాస ప్రార్థనలు చేయాలన్నారు. నిత్యం బైబిల్ పఠనంతో పాటు జపమాల, ఉపవాస ప్రార్థనలు చేయాలన్నారు. పశ్చిమగానుగూడెం సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిలో రాత్రి ప్రత్యేక ఆరాధన జరిగింది. రెవ రెండ్ పాస్టర్ కృపావిల్సన్ వాక్యసందేశాన్ని చ్చారు. 40 రోజుల ఉపవాస దీక్షల్లో అనుసరిం చాల్సిన పద్ధతులను వివరించారు. అలాగే బూరుగుపూడి, కాపవరం, కోరుకొండ లూథ రన్ చర్చిల్లో ప్రత్యేక ఆరాధనలు జరిగాయి.

విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

రంగంపేట: సింగంపల్లి, జి.దొంతమూరు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని 33 కేవీ లైన్లలో చెట్లకొమ్మల తొలగింపు కోసం గురువారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలు గుతుందని ఏపీఈపీడీసీఎల్ రాజమహేంద్ర వరం రూరల్ డివిజన్ ఈఈ దాట్ల శ్రీధర్‌వర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార ణంగా సింగంపల్లి, నల్లమిల్లి, మర్రిపూడి, చిన్న దొడ్డిగుంట, దొంతమూరు, వీరంపాలెం, వీరంపాలెం పాకలు, బాలవరం గ్రామాల్లోని గృహాలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

425 మందికి వైద్యసేవలు



సింగవరంలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ రాజు

సీతానగరం: మండలంలోని సింగవరంలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతానగరం పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.రాజు 425 మందికి వైద్య సేవలు అందించారు. వారికి అవసరమైన పరీ క్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంచంపై ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి వైద్యం చేశారు. అంగన్‌వాడీ సెంటర్లను సంద ర్శించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సౌజన్య, ఏఎన్‌ఎం అరుణ, ఆశావర్కర్లు దేవి, విజయ, స్వరాజ్యం పాల్గొన్నారు.

17న ఉచిత వైద్య శిబిరం

అనపర్తి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అన పర్తి యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 17న మధ్యాహ్నం 2 గంటల నుంచి ఉచిత వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేసినట్టు సంఘ అధ్యక్షుడు పీవీఎస్ సూర్యనారాయణ తెలిపారు. అసోసి యేషన్ భవనంలో నిర్వహించే ఈ శిబిరంలో కాకినాడ మెడికవర్ ఆస్పత్రికి చెందిన ఆర్థోపె డిక్ సర్జన్ కొడాల అరుణ్‌కుమార్, జనరల్ ఫిజీషియన్ పాణింగిపల్లి భోగేంద్రసాయిలు వైద్య సేవలందిస్తారని చెప్పారు.

నేడు ఎముకల సాంద్రత పరీక్షలు

రాజమహేంద్రవరం సిటీ: మానవత సేవాసం స్థ కేఎస్‌ఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యం లో గురువారం నగరంలో ఉచితంగా ఎము కల సాంద్రత పరీక్షలు నిర్వహిస్తున్నామని రాజమహేంద్రవరం నగర శాఖ అధ్యక్షుడు బూరగడ్డ మురళి, సెక్రటరీ కేవీవీ గాంధీ తెలిపారు. గోదావరి గట్టు చిన్న ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలోని కేఎస్‌ఆర్ ఆసుపత్రిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహి స్తున్న ఈ బీఎండీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం సిటీ: గోదావరి రైల్వే స్టేష న్‌లో సుమారు 40 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని రాజమహేంద్రవరం జీఆర్పీ ఎస్సై మావుళ్లు బుధవారం తెలిపారు. మృతదే హాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టా మన్నారు. వివరాలకు 94910 03239 నంబ ర్‌ను సంప్రదించాలన్నారు.

విద్యుత్ కాంతులు

- రూ.2.76 కోట్లతో పందలపాక సబ్ స్టేషన్ ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే
- నాలుగు గ్రామాల్లో కోతలకు చెక్!
- నాణ్యమైన విద్యుత్ సరఫరాతో సర్వత్రా హర్షం



పందలపాకలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్

బిక్కవోలు: గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సర ఫరా గాలిలో దీపంగా ఉండేది. నాణ్యత లేని పను లతో తరచూ విద్యుత్ స్తంభాలు కూలిపోవడం పరి పాటి. రక్షణ చర్యలు సక్రమంగా కల్పించకపోవడంతో విద్యుదాఘాతాలు షరామామూలే అన్నట్టుగా ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. విద్యుత్ వ్యవస్థను పటిష్టపరచడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడేలా వైఎ స్సార్ సీపీ ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపట్టిం ది. మండలంలోని పందలపాక గ్రామంలో నెలకొ ల్పిన సబ్‌స్టేషన్‌తో అనేక గ్రామాలకు విద్యుత్ సమ స్యలు శాశ్వతంగా పరిష్కారం కానున్నాయి. రూ.2.76 కోట్లతో ఏర్పాటుచేసిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేం ద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గురువారం లాంఛనంగా ప్రారంభించనున్నారు.
పందలపాక గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎన్నో ఏళ్ల కలగా ఉండేది. ఈ ప్రాంతంలో అనేక పారిశ్రామిక సంస్థలు ఉండడంతో, అనేక గ్రామాల్లో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతుం డేవి. లో ఓల్టేజి సమస్య అయితే మరింత తీవ్రంగా ఉండేది. బిక్కవోలు సబ్ స్టేషన్ నుంచే కొమరిపా లెం, పందలపాక, కొంకుదురు, తొస్సిపూడి, ఆరిక రేవుల, మెళ్లూరు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరిగేది. కొమరిపాలెం-రాయవరం మధ్యన ఉన్న రాయవరం సబ్ స్టేషన్ ద్వారా ఆయా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అయ్యేది. అయితే విద్యుత్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం తో, తరచూ సమస్యలు తలెత్తుతుండేవి. గత పాలక ప్రభుత్వం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తామం టూ, స్థల సేకరణ అంటూ ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపించారు.

వైఎస్సార్ సీపీ హయాంలో..

ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను దృష్టిలో పెట్టుకుని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన చర్యలు కార్యరూపం దాల్చాయి. పందలపా కలో అనువుగా లేని స్థలాన్ని అభివృద్ధి చేసి మరీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నెలకొల్పారు. 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని రూ.2.76 కోట్లతో ఏర్పాటు చేశారు. దీంతో పందలపాక, కొంకుదురు, మెళ్లూరు, ఆరికరేవుల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంత రాయం తగ్గుతుంది. అలాగే కొమరిపాలెం, తొస్సిపూడి గ్రామాల్లో లోఓల్టేజీ రాకుండా ఉంటుం దని అధికారులు చెబుతున్నారు. అంతేగాక వైఎ స్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక రూ.26 లక్షలతో 16 ఎకరాల్లో ఏర్పాటు చేసిన కాలనీ ప్రాంత ప్రజలకు విద్యుత్ సమస్య పరిష్కారమైంది. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న సమస్యలు సబ్ స్టేషన్ ఏర్పాటుతో పరిష్కా రమయ్యాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిరకాల కల నెరవేరింది



ఎప్పటినుంచో మా గ్రామ చిరకాల స్వప్నమైన సబ్ స్టేషన్ ఏర్పాటు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతో సాధ్య మైంది. మా గ్రామంతో పాటు, పరిసర గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారమయ్యాయి.

– సత్తి హరిప్రసాద్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు, పందలపాక

విద్యుత్ సమస్య తీరింది



మా గ్రామంలో సబ్ స్టేషన్ రావడంతో విద్యుత్ సమ స్యలు తీరాయి. గతంలో వేసవి వచ్చిందంటే ఎక్కు వగా కరెంట్ కోతలు ఉండే వి. సబ్‌స్టేషన్ ఏర్పాటుతో ఇప్పుడు ఆ సమస్య ఉండదని ఆశిస్తున్నాం.

– గొర్రిపోటి అప్పారావు, గ్రామస్తుడు, పందలపాక

24 నుంచి త్రిమూర్తుల ఉత్సవాలు



నరేంద్రపురంలో కొలువైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు

రాజానగరం: నరేంద్రపురంలోని పంట పొలాల మధ్య కొలువైన బ్రహ్మ, విష్ణు, మహే శ్వరుల (త్రిమూర్తులు) ఉత్సవాలు ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఐదు రోజు లపాటు జరిగే ఈ ఉత్సవాలకు వివిధ ప్రాం తాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. మెట్ట ప్రాంతంలో త్రిమూర్తులు కొలువైవున్న ఆలయం ఇదొక్కటే కావడంతో రాజానగరం, కోరుకొండ, గోకవరం, గండేపల్లి, జగ్గంపేట, రంగంపేట, రాజమహేంద్రవరం రూరల్ మండలాల నుంచి భక్తులు అధికంగా వస్తారు. భక్తులకు మధ్యాహ్నం సమయంలో కొందరు దాతలు ఉచితంగా భోజన సదుపా యాలు కల్పించడంతో పాటు చిన్నారులకు పాలను సరఫరా చేస్తారు. ఉత్సవాల సమయంలో రాత్రి వేళలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రజలే సాక్ష్యం



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాగిరెడ్డి, డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి
- రామవరంలో ఎమ్మెల్యేతో కలిసి అభివృద్ధి పనుల ప్రారంభం

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృ త్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్ర మాలు జోడు గుర్రాలుగా స్వారీ చేస్తున్నాయని, దీనికి ప్రజలే నిలువెత్తు సాక్ష్యమని రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి అన్నారు. రామవరంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధ వారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరె డ్డితో కలిసి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సభలో నాగిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక రాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయ, విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారని అన్నారు. పారదర్శక పాలన అం దిస్తూ పేదల జీవితాల్లో వెలుగు నింపిన సంక్షేమ ప్రదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ ఇంతటి అభి వృద్ధి, సంక్షేమం జరగలేదని తెలిపారు. రామవరం లో జరిగిన అభివృద్ధి చరిత్రలో చిర స్థాయిగా నిలు స్తుందని, నియోజకవర్గ ప్రజలకు పూర్తి పారదర్శ కంగా జనరంజక పాలన అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిని అభినందిం చారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ, అభి వృద్ధిలో గ్రామాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృ షిచేస్తున్న ఉప సర్పంచ్, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డిని ఆయన అభినందించారు. అంతకుముందు గ్రామంలో రూ.1.30 కోట్లతో నిర్మించిన గ్రామ సచివాలయం -2 భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని నాగిరెడ్డి ప్రారంభించారు. రూ.కోటి వ్యయంతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్, పలు సీసీ రోడ్లు, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన భవన నిర్మాణ కార్మికుల కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకురాలు గూడూరి రాధిక, ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి, రాష్ట్ర ఖాదీ బోర్డు వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, రాష్ట్ర రైతు విభాగం నాయ కులు కొవ్వూరి త్రినాథరెడ్డి, సర్పంచ్ గిరడా గంగా భవాని, పార్టీ నాయకులు రొగల అప్పాజీ, ఎంపీటీ సీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, పం చాయతీ పాలక మండలి సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవం

- జంబూపట్నంలో ఆధ్యాత్మిక సందడి
- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఉత్సవ కమిటీ నాయకులు

మధురపూడి: కోరుకొండ మండలం జంబూపట్నం లోని ఉమా సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం, విగ్ర హాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కం పూడి రాజా హాజరై, స్వామివారి పూజా కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం చేసిన ఉత్సవ కమిటీని అభినందించారు. సాయంత్రం ఉమాదేవి అమ్మవారితో విశ్వేశ్వరస్వామి కల్యాణం ఘనంగా జరిగింది. అంతకు ముందు ఉదయం 6 గంటల నుం చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 8.30 గంట లకు ఉమా సమేత విశ్వేశ్వరస్వామి, మహాగణపతి, వీరభద్రుడు, వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వ రుడు, అభయాంజనేయస్వామి విగ్రహాలను ప్రతి ష్ఠించారు. అలాగే మూడు ఉపాలయాలపై విమాన గోపుర శిఖర ప్రతిష్ఠలు చేశారు.

మాలధారణ

జంబూపట్నంలోని 40 మంది యువకులు మాలధా రణ చేయడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. వీరంతా 21 రోజులు పాటు దీక్ష చేపట్టారు. ఆలయ ప్రతిష్ఠోత్సవంలో ప్రముఖ పాత్ర పోషించారు.

భారీ అన్నసమారాధన

ఆలయ ప్రతిష్ఠోత్సవం సందర్భంగా భారీ అన్నస మారాధన జరిగింది. కోరుకొండ, నర్సాపురం, గాదరాడ, కణుపూరు, కాపవరం, రాజవరం తది తర గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కోరుకొండ ఎంపీపీ ఉల్లి వీర వెంకట సత్యసూర్యకుమారి, వైఎ స్సార్ సీపీ కోరుకొండ మండలం మాజీ కన్వీనర్ ఉల్లి బుజ్జిబాబు, జంబూపట్నం సర్పంచ్ ఉల్లి అప్ప న్నదొర, మాజీ సర్పంచ్ నాగా సత్తిబాబు, మాజీ ఎంపీటీసీ ఉల్లి చెల్లారావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నాగా రమేష్, పార్టీ నాయకులు తోరాట ప్రసాద్, నాగా శేషగిరి, తోరాటి డాక్టర్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి



సంపర సచివాలయంలో లబ్ధిదారు నుంచి వేలిముద్ర సేకరిస్తున్న ఈఓపీఆర్డీ

పెదపూడి: పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇళ్ల పట్టాలకు గ్రామ సచివాలయాల్లో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ఈఓ పీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆయన సంపర, చింతపల్లి, కాండ్రేగుల గ్రామాల్లో బుధ వారం ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని సుమారు 4,950 ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా, ఇంతవరకు దాదాపు 3,300 పట్టాలు పూర్తయ్యాయన్నారు. రిజిస్ట్రేషన్లను నిబంధనల ప్రకారం చేయాలన్నారు.

మూడు జూనియర్ కళాశాలల మంజూరు

అనపర్తి: నియోజకవర్గంలోని అనపర్తి, బిక్క వోలు, పెదపూడి మండలాలకు మూడు కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలి పారు. అనపర్తిలోని ఎస్‌ఆర్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బిక్కవోలులోని జెడ్పీ ఉన్నత పాఠశాల, పెదపూడి మండలం జి.మామి డాడలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలల్లో కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలను ప్రారంభి స్తారని చెప్పారు. గత విద్యా సంవత్సరంలో మహిళా జూనియర్ కళాశాలలు, ప్రస్తుతం కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలల ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ఈ సందర్భం గా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠ

కడియం: మండల కేంద్రమైన కడియంలోని మేక లదిబ్బ ప్రాంతంలో రాధాకృష్ణుల విగ్రహ ప్రతి ష్ఠాపన బుధవారం ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు, భక్తుల సాయంతో అన్నసమారాధన నిర్వహించారు. ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్, ఎంపీపీ వెలుగు బంటి సత్యప్రసాద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), ఆర్యాపురం బ్యాంకు చైర్‌పర్సన్ రామకృష్ణ తులసి తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

పర్యావరణ పరిరక్షణ సమష్టి బాధ్యత

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- మహిళలకు చీరల పంపిణీ



నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. సీతానగ రంలోని ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమర్ ఆలీషా పీఠం సభ్యులు తోరం చక్రం, సుందరం దంపతులు, తోరం శోభన్ బాబు, సాయిరమాదేవి దంపతులు, తోరం బ్రహ్మాజీ, దేవిశ్రీ నాగపావని దంపతుల సౌజన్యంతో 100 మంది వృద్ధులకు చీరలు, వివిధ రకాల మొక్కలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజా మాట్లా డుతూ పర్యావరణ రక్షణకు అందరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీని వాస్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్ బాబు, మండల ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రా జు, పార్టీ నాయకులు చల్లమళ్ల సుజీరాజు, వలవల సత్తిబాబు, వలవల వల్లీ, చిర్రవూరు మధుసూదనరావు, బైర్రాజు మురళీరాజు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా విద్యాసంక్షేమ పథకాలు

కంబాలచెరువు: పాఠశాల విద్యాభివృద్ధిలో భాగం గా సమగ్ర శిక్ష చేపడుతున్న విద్యాసంక్షేమ పథకా లను చిత్తశుద్ధితో అమలు చేయాలని జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సుభాషిణి సూచించారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్షా ఏఎంవో డి.గౌరీశంకర్ అధ్యక్షతన సీఆర్‌ఎంటీలతో బుధవారం సమీక్షిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన సుభాషిణి మాట్లా డుతూ తరగతి విద్యా బోధన తీరును పరిశీలిం చడంలోనూ, తరల్ కార్యక్రమాలు విజయవంతం చేయడంలోనూ సమష్టిగా లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. సమగ్ర సమాచారం అందించడం లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏఎంవో గౌరీశంకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. కాంప్లెక్స్ వారీగా నివేదికను చది వి, ప్రగతికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. విద్యార్థుల సమగ్ర సమాచారం యుడైస్ నివేదిక తయారు చేయడంలో జాగ్రత్తలను సమగ్ర శిక్ష ఎం ఐఎస్ అండ్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎం.నరసింహా రెడ్డి, ఏపీవో సత్తిబాబు వివరించారు. అనంతరం సమగ్ర శిక్ష సీఆర్‌ఎంటీల తరఫున ఆ సంఘ అధ్య క్షుడు ఎం.రఘునాథ్, ఉపాధ్యక్షుడు టి.ప్రవీణ్, సీఆర్పీ లు నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఏపీసీ సుభాషిణిని సత్కరించారు.

ఇంటర్ సర్కిల్ టోర్నీ విజేతలకు సన్మానం



ట్రోఫీ సాధించిన విద్యుత్ ఉద్యోగులను సత్కరిస్తున్న సిబ్బంది

రాజమహేంద్రవరం సిటీ: ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌లో రాజమహేంద్రవరం సర్కిల్ సూపరింటెండెంట్ టీవీఎస్ఎన్ మూర్తి సారథ్యం లో విజేతగా నిలిచిన జట్టుకు బుధవారం రాజమ హేంద్రవరం సర్కిల్ విద్యుత్ సంస్థ కార్యాలయం లో సన్మానం చేశారు. ఏపీఈపీడీసీఎల్ స్పోర్ట్స్ కౌన్సిల్ రాజమహేంద్రవరం సర్కిల్ జనరల్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నక్కపల్లి శామ్యూల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిం ది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో వరుసగా మూడోసారి ఏపీ పవర్ సెక్టార్ ఇంటర్ సర్కిల్ విజేతగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జట్టు క్రీడాకారులను సత్కరించి, జ్ఞాపికలు అంద జేశారు. స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీలు బలిజ శ్రీని వాస్, జూనియర్ అకౌంట్స్ ఈపీసర్ వీవీఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల బాధ్యత



వృద్ధ దంపతులతో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

సీటీఆర్ఐ: తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల కనీస బాధ్యత అని కలెక్టర్ మాధవీలత అన్నారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే.. రంగం పేట గ్రామానికి చెందిన జుజ్జవరపు బంగారయ్య (84), లక్ష్మీకాంతం (76) దంపతులు తమ స్వార్జి తమైన ఇంటిలో ఉంటున్నారు. అయితే వారి కుమా రుడు ఆ దంపతులు ఇద్దరినీ ఇంటి నుంచి బయటకు గెంటేశాడు. ఏ దారీలేక వారిద్దరూ తమ చిన్న కుమార్తె వద్ద ఉండటానికి వెళితే, అక్కడకు వచ్చి భయాందోళనకు గురి చేశాడు. దీంతో ఆ దం పతులు బుధవారం కలెక్టరేట్‌కు వచ్చి కలెక్టర్ మాధ వీలతకు తమ సమస్య విన్నవించారు. వారి బాధను విన్న కలెక్టర్ వెంటనే స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ, పోలీసులకు ఆదేశిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించిందన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2011 డిసెంబర్ 28న జీవో నం బర్ 49ను దానికి అనుగుణంగా విడుదల చేసింద న్నారు. దానిలో భాగంగా జిల్లా స్థాయి మేజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌తో పాటూ జిల్లా పోలీస్ అధికారులు కూడా సీనియర్ సిటిజన్ల కేసుల విచారణ, వాటి పురోగతిని పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులే

- నాణ్యమైన విద్యతోనే రాష్ట్ర పురోగతి
- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

కంబాలచెరువు: విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దేది గురువులేనని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్య క్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనే జ్‌మెంట్ అసోసియేషన్ రాజానగరం నియోజక వర్గం ఆధ్వర్యంలో బుధవారం ప్రకాశం నగర్ ధర్మ చర కమ్యూనిటీ హాలులో అభినందన సత్కార సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాజా మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో నాణ్య మైన విద్యను విద్యార్థులకు అందించినప్పుడే రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్నారు. ఈ విషయాన్ని నమ్మిన సీఎం జగన్ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. గత ప్రభుత్వాలు విద్యా సం వత్సరం ప్రారంభించినప్పుడు మాత్రమే విద్యావ్య వస్థపై సమీక్షలు నిర్వహించేవని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వారం సంబం ధిత అధికారులతో రివ్యూ మీటింగ్‌లు నిర్వహిస్తూ విద్యా వ్యవస్థ పురోగతికి చర్యలు చేపడుతున్నా రన్నారు. ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్‌కు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. అనంతరం డీఈవోలు ఎస్.అబ్రహం, కె.వాసుదేవరావులను ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శాలువా కప్పి సత్కరిం చారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం విద్యా సంస్థల చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి, ప్రగతి స్కూల్ మురళి, ప్రతిభా స్కూల్ మూర్తి, జక్కంపూడి సత్య నారాయణ పాల్గొన్నారు.

హాస్యనటుడు రాజబాబుకు నివాళి



రాజబాబు విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాబి తదితరులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ప్రముఖ హాస్యనటుడు, నవ్వుల రారాజు రాజ బాబు 41వ వర్ధంతిని పురస్కరించుకుని బుధ వారం గోదావరి గట్టున ఉన్న ఆయన విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. రాజబాబు తమ్ముడు బాబీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ రాజబాబు 750 చిత్రాల్లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ఆయన భౌతికంగా మనకు దూరమై 41 సంవత్స రాలైనా, సినిమాల ద్వారా నవ్విస్తూనే ఉన్నార న్నారు. కార్యక్రమంలో బాబు స్టూడియో అధినేత మునిని వెంకటేశ్వరరావు (బాబులు), రాజ బాబు మేనల్లుడు బీఎస్ఎన్ఎల్ వాసు, పటా న్యాయక్, కట్టా చంద్రరావు, కాశీ లక్ష్మీనారాయణ (బాబీ), గణేష్ కుమార్ పాల్గొన్నారు.